క్లుప్తంగా

క్రికెట్ పోటీలు ప్రారంభం

శంకరపట్నం: కేశవపట్నం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో శనివారం క్రికెట్ పోటీలు ప్రారంభమయ్యాయి. సంక్రాంతి సెలవులు పురస్కరించుకొని 10 రోజులపాటు కేపీఎల్ 6 క్రికెట్ పోటీలు ఆదర్శ యూత్ ఆధ్వ ర్యంలో నిర్వహిస్తున్నట్లు కార్యదర్శి బొంగోని అభిలాశ్ తెలిపారు. సీనియర్ క్రీడాకారులు గాజుల శ్రీనివాస్, సంపత్, శ్రీనివాస్, మోహీన్, వెంకటేశ్, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల దాహార్తి తీర్చాలి



నీటి సంపు పరిశీలిస్తున్న సురేశ్, గ్రామస్తులు

గన్నేరువరం: గన్నేరువరంలో ప్రజల దాహార్తి తీర్చాలని వివేకానంద యూత్ అధ్యక్షుడు, బీఆర్ఎస్ యువజన విభాగం మానకొండూర్ నియోజకవర్గ అధ్యక్షుడు గూడూరి సురేశ్ ఎమ్మెల్యేను కోరారు. గ్రామంలో నీటి సంపును గ్రామస్తులతో కలిసి శనివారం పరిశీలించారు. తాటికొండ తిరుపతి, బత్తిని శేఖర్, బోయిని ప్రశాంత్, మంకాలి కృష్ణ, మల్లేశ్, సాగర్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందిస్తున్న అసోసియేషన్ సభ్యులు

హుజూరాబాద్: పట్టణానికి చెందిన ఎర్ర రవి ఇటీవల మృతిచెందగా.. శనివారం కార్ డ్రైవర్స్ అండ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మృతుడి కుటుంబ సభ్యులకు రూ.40వేల నగదు అందజేశారు. గాదే శ్రీనివాస్, ఎండీ అంకుషా వలి, అంబాల కన్నయ్య, మైస కర్ణాకర్, బుర్ర కుమార్, మైస సదానందం, ఎండీ సర్వర్, రవీందర్‌రెడ్డి, సమ్మయ్య, కందుగుల స్వామి, తుపాకుల శరత్, క్రాంతికుమార్, రఘు, ఆకుల వినయ్, కొలిపాక సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

జాతరకు ప్రత్యేక బస్సులు

హుజూరాబాద్: ఈ నెల 13 నుంచి 16వ తేదీ వరకు భీమదేవరపల్లి మండలం కొత్తకొండలో జరగనున్న వీరభద్రస్వామి జాతరకు ప్రత్యేక ఆర్టీసీ బస్సులు నడుపుతున్నట్లు హుజూరాబాద్ డిపో మేనేజర్ రవీంద్రనాథ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దలకు రూ.50, పిల్లలకు రూ.30గా టికెట్ ధర నిర్ణయించినట్లు తెలిపా రు. హుజూరాబాద్ నుంచి వయా గోపాల్‌పూర్ ద్వారా కొత్తకొండకు, హుజూరాబాద్ నుంచి వయా మాణిక్యాపూర్ ద్వారా కొత్తకొండకు, హుజూరాబాద్ నుంచి వయా పెంచికల్‌పేట ద్వారా కొత్తకొండకు ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు తెలిపారు. భక్తులు ఆర్టీసీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా కోరారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి

హుజూరాబాద్: జర్నలిస్ట్ ముఖేశ్‌చంద్రను హత్య చేసిన నిందితులను కేంద్ర ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. పట్టణంలోని హైస్కూల్ క్రీడామైదానంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పలకల ఈశ్వర్‌రెడ్డి, వేల్పుల రత్నం, సాదుల రవీంద్ర బాబు, మార్త రవీందర్, నాగుల భిక్షపతి, సత్యం, మట్టెడ ప్రకాశ్, బోడ మల్లయ్య, ఎడ్ల విజయకుమార్, బండ కిషన్, వేల్పుల ప్రభాకర్ తదితరులున్నారు.

జీపీ భవనానికి భూమిపూజ

శంకరపట్నం: గొల్లపల్లి గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి శనివారం ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ భూమిపూజ చేశారు. నాణ్యతతో నిర్మించాలని సూచించారు. మాజీ జెడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్‌గౌడ్, ఎంపీడీవో కృష్ణ ప్రసాద్, ఏఈ మల్లేశం, ఆలయ చైర్మన్ మల్లారెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ తిరుపతి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బస్వయ్య, మాజీ సర్పంచ్ రజిత, కోరెం రాజిరెడ్డి, లక్ష్మణ్‌రావు, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.
కేశవపట్నంలో శనివారం వడ్డె ఓబన్న జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పూలమాల వేసి నివాళి అర్పించారు. వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షుడు బొంత సమ్మయ్య, ఉపాధ్యక్షుడు రాజ్‌కుమార్, సంతోష్‌కుమార్, శ్రీనివాస్, రమేశ్, మహేశ్, రాజు, ఓదెలు, కొంరయ్య పాల్గొన్నారు.

చిట్టిబాబును అరెస్ట్ చేయాలి

గన్నేరువరం: రజకులను హేళన చేసేలా చులకనాభావంతో మాట్లాడిన సినీ, రాజకీయ విశ్లేషకుడు చిట్టిబాబును వెంటనే అరెస్ట్ చేయాలని ఆ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. చిట్టిబాబు దిష్టిబొమ్మను శనివారం గన్నేరువరంలో దహనం చేశారు. పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మండల అధ్యక్షుడు మునిగంటి నాగరాజు, గౌరవ అధ్యక్షుడు మునిగంటి మొండయ్య, ప్రధాన కార్యదర్శి ఓరగంటి సంపత్, గ్రామ శాఖ అధ్యక్షుడు మునిగంటి మల్లయ్య, ఉపాధ్యక్షులు మునిగంటి సత్తయ్య, తిరుపతి, ప్రధాన కార్యదర్శి రాములు, కోశాధికారులు శ్రీధర్, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

గోదారంగనాథస్వామి కల్యాణం



గోమాతను దానం చేస్తున్న రాంచంద్రం

రామడుగు: మండల కేంద్రంలోని శ్రీఅష్టసఖి వేణుగోపాలస్వామి దేవాలయంలో శనివారం శ్రీగోదారంగనాథస్వామి కల్యాణోత్సవం వేదపండితులు వైభవంగా నిర్వహించారు. దేవాలయానికి షానగర్ గ్రామానికి చెందిన చిరుత సంధ్య–రాంచంద్రం దంపతులు గోమాతను దానం చేశారు.

క్రీడలతో స్నేహభావం



రామడుగు: క్రీడలతో యువతలో స్నేహభావంతోపాటు పలు అంశాలపై అవగాహన పెరుగుతుందని రామడుగు సింగిల్‌విండో చైర్మన్ వీర్ల వెంకటేశ్వర్‌రావు అన్నారు. వెంకట్రావుపల్లి గ్రామ పరిధిలో ఉన్న కిష్టంపల్లిలో శనివారం మిట్ట కుమార్ స్మారక క్రికెట్ పోటీలను ప్రారంభించారు. మాజీ ఎంపీపీ మార్కొండ కిష్టారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంట్ల జితేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ జవ్వాజీ శేఖర్, మాజీ ఎంపీటీసీ కనకం జయఅంజయ్య, నాయకులు మార్కొండ వెంకన్న, చింతపంటి అంజయ్య, మల్లయ్య, చరణ్ పాల్గొన్నారు.

స్వామి వివేకానంద జయంతి



నివాళి అర్పిస్తున్న నాయకులు

రామడుగు: లక్ష్మీపూర్ గ్రామంలో ధర్మ రక్ష సమితి ఆధ్వర్యంలో శనివారం స్వామి వివేకానంద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. నాయకులు గుండి రాజిరెడ్డి, మేడి అంగదయ్య, రవీందర్, లచ్చయ్య, భూమయ్య, అంజయ్య, మహిపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

ముందస్తు సంక్రాంతి వేడుకలు



గంగాధర: సాయివిన్నర్స్ విద్యాలయంలో..



గంగాధర: వివేకానంద విద్యాలయంలో..



మానకొండూర్‌లోని చాణక్య హైస్కూల్‌లో ముగ్గులు వేస్తున్న విద్యార్థులు

పాఠశాలలు, కళాశాలల్లో ముందుస్తు సంక్రాంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థినులు రంగురంగుల ముగ్గులు వేశారు. విద్యార్థులు పతంగులు ఎగరేసి సందడి చేశారు. విద్యార్థుల వేషధారణ ఆకట్టుకుంది. ఉపాధ్యాయులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు. – సాక్షి నెట్‌వర్క్



శంకరపట్నం: కేజీబీవీలో ముగ్గులు వేస్తున్న టీచర్లు



జమ్మికుంట: రంగవల్లుల పోటీలో పాల్గొన్న విద్యార్థినులు



రామడుగు: పాల్గొన్న విద్యార్థులు



గంగాధర: సురభి కాన్వెంట్ హైస్కూల్‌లో..



గంగాధర: ఎస్ఆర్ ప్రైమ్ పాఠశాలలో..



గంగాధర: గట్టుభూత్కూర్ సాయివిద్యానికేతన్‌లో..



చిగురుమామిడి: బొమ్మగాని రమ్యకు బహుమతి అందిస్తున్న పొన్నం మంజుల



చిగురుమామిడి: బొమ్మనపల్లి గ్రామ సంఘంవాడ ఊరచెర్వులో నిర్మించిన రక్షిత మంచినీటి ట్యాంకు మెట్లు ధ్వంసమయ్యాయి. సంవత్సరకాలంగా పైకి ఎక్కేందుకు మెట్లు లేక సిబ్బంది ట్యాంకు శుభ్రం చేయలేకపోతున్నారు. మెట్ల నిర్మాణంలో నాణ్యత పాటించకపోవడంతో కొద్ది రోజుల్లోనే దెబ్బతిన్నాయి. సంవత్సరకాలంగా ట్యాంకు శుభ్రం లేక చెత్తాచెదారం, పురుగులతో నీటి సరఫరా జరుగుతోంది. నెలకోసారి వేయాల్సిన బ్లీచింగ్ పౌడర్ కూడా మెట్లు లేక వేయక కలుషిత నీటినే తాగుతున్నట్లు గ్రామస్తులు తెలిపారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
నాగరాజు, గ్రామ పంచాయతీ కార్యదర్శి, ఫోన్ నంబర్: 9177967201

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది.

మా ఫోన్ నంబర్లు: 9393557752, 9848408781, 8790144227

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

చొప్పదండి: చేనేతకు చేయూత, నేతన్నకు భద్రత, చేనేత భరోసా పథకాలను మంజూరు చేయడంతో పట్టణంలోని చేనేత సహకార సంఘంలో శనివారం నేతన్నలు సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. అనుమల్ల నర్సయ్య, సిరిపురం జనార్దన్, కొక్కుల దేవయ్య, ఎన్నం మునిందర్, ఇప్పనపల్లి రాజేశం, అనుమాండ్ల లక్ష్మిరాజం, ఎలిగేటి శ్రీనివాస్, ఎలిగేటి కృష్ణహరి, మారంపల్లి నాగభూషణం, దూస నర్సింగం, కార్మికులు పాల్గొన్నారు.

తిమ్మాపూర్: సీఎం రేవంత్‌రెడ్డి, శాఖ మంత్రి చిత్రపటాలకు మన్నెంపల్లిలో పద్మశాలీలు, చేనేత, పారిశ్రామిక ఉత్పత్తి, విక్రయదారుల సంఘం ఆధ్వర్యంలో క్షీరాభిషేకం చేశారు. బూర్ల శ్రీనివాస్, గుర్రం సత్తయ్య, సభ్యులు పాల్గొన్నారు.

గన్నేరువరం: చేనేత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం నేతన్న పొదుపు, నేతన్న భద్రత, భరోసా, అభయ హస్తం వంటి పథకాల అమలుకు జీవో జారీ చేయడంపై నేతన్నలు హర్షం వ్యక్తం చేశారు. గన్నేరువరంలోని మార్కండేయ ఆలయంలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. తేల్ల అంజయ్య, బూర శ్రీనివాస్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

జమ్మికుంట: చేనేత సహకార సంఘం ఆధ్వర్యంలో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. చేనేత కార్మికులు, నాయకులు పాల్గొన్నారు.



తిమ్మాపూర్: క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

గంగాధర: గర్శకుర్తి గ్రామంలో వస్త్రోత్పత్తి వ్యాపారులు, పవర్‌లూం కార్మిక సంఘం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అలువాల బిక్షోభ, అన్నల్‌దాస్ శ్రీనివాస్, చిందం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సైదాపూర్: నేత కార్మికులకు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు జీవో విడుదలపై హర్షం వ్యక్తం చేస్తూ సీఎం రేవంత్‌రెడ్డి, చేనేత మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రవాణా, బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్ చిత్రపటాలకు శనివారం దుద్దెనపల్లిలో నేత కార్మికులు క్షీరాభిషేకం చేశారు. దుద్దెనపల్లి చేనేత పారిశ్రామిక సహకార ఉత్పత్తి, విక్రయ సంఘం పర్సన్ ఇన్‌చార్జి బొద్దుల రాజేశం, మేనేజర్ బొద్దుల రాజమల్లు, సంఘం కార్మికులు కనకయ్య, దశరథం, వెంకట్రాజం, నారాయణ, రాములు, మొండయ్య, కిష్టయ్య, కుమారస్వామి, రాజేశ్వరి, కవిత, లక్ష్మి, సూర్యకళ పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

జమ్మికుంట: పట్టణంలోని పీఏసీఎస్(ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం) చైర్మన్ పొనగంటి సంపత్ ఆధ్వర్యంలో హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపెల్లి రాజేశ్వర్‌రావు నూతన సంవత్సరం క్యాలెండర్‌ను శనివారం ఆవిష్కరించారు. మామిడి తిరుపతిరెడ్డి, డైరెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

బీజేపీ మండల అధ్యక్షుల, జిల్లా కౌన్సిల్ మెంబర్ల నియామకం

కరీంనగర్‌టౌన్: సంస్థాగత ఎన్నికల నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ జిల్లాలోని 21 మండలాలకు కొత్త అధ్యక్షుడు, జిల్లా కౌన్సిల్ మెంబర్లను శనివారం నియమించింది. కరీంనగర్‌లోని పార్టీ కార్యాలయంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సంస్థాగత ఎన్నికల ప్రక్రియ ముఖ్య సమావేశంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే, జిల్లా ఎన్నికల పరిశీలకుడు సంకినేని వెంకటేశ్వరరావు మండల అధ్యక్షులు, జిల్లా కౌన్సిల్ మెంబర్ల పేర్లను ప్రకటించారు. నాయకులు కోమల ఆంజనేయులు, మేకల ప్రభాకర్ యాదవ్, బాస సత్యనారాయణ రావు, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మాడ వెంకట్‌రెడ్డి, బత్తుల లక్ష్మీనారాయణ, గుర్రాల వెంకట్ రెడ్డి, కన్నబోయిన ఓదెలు, నరసింహరాజు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ మండల కొత్త అధ్యక్షులు వీరే..

మాడిశెట్టి సంతోష్(కరీంనగర్ రూరల్), ముత్యూనూరి హరీశ్(కొత్తపల్లి జోన్), కుంట తిరుపతి(కొత్తపల్లి రూరల్), బండారు గాయత్రి(కరీంనగర్ సౌత్ జోన్), కంది రాజిరెడ్డి(మానకొండూరు), ఏనుగుల అనిల్(శంకరపట్నం), కొలిపాక రాజు(బెజ్జంకి), భూమల అనిల్(ఇల్లంతకుంట), తిప్పర్తి నికేశ్(గన్నేరువరం), తూర్పాటి రాజు(హుజూరాబాద్ టౌన్), కోలకాని రాజు(జమ్మికుంట టౌన్), బైరెడ్డి రమణారెడ్డి(ఇల్లందకుంట), బత్తిని నరేశ్‌గౌడ్(వీణవంక), ర్యాకం శ్రీనివాస్(కమలాపూర్), చిల్ల శ్రవణ్ కుమార్(చొప్పదండి టౌన్), మొగిలి మహేశ్(చొప్పదండి రూరల్), రవీందర్(రామడుగు), పంజాల ప్రశాంత్‌గౌడ్(గంగాధర), ఈదపల్లి పరుశురాం(బోయినపల్లి), గాజుల మల్లేశం(మల్యాల), బండ నరసింహారెడ్డి(కొడిమ్యాల)లతో పాటు డిస్ట్రిక్ కౌన్సిల్ మెంబర్లుగా పండి శ్రీనివాస్ యాదవ్, చంద్రశేఖర్ వేముల, వేముల అనిల్ కుమార్, అడిచర్ల రాజు, అప్పాని తిరుపతి, దాసరపు నరేందర్, బుర్ర మల్లేశం, బత్తిని సాయిగౌడ్, అరికంతాపు అంజిరెడ్డి, రావుల వేణు, దొంతుల రాజకుమార్, గుత్తికొండ రాంబాబు, దాసరి భాస్కర్, బండారి సుధాకర్, గుండేటి శివకుమార్, గొల్ల గట్టయ్య, ఉప్పు శ్రీనివాస్, సదాల భాస్కర్, ఊదరి నరసింహాచారి, సంగాని రవి, చల్ల శ్రీనివాస్ రెడ్డిలు నియమితులయ్యారు.

మాదిగల గుండె చప్పుడు విజయవంతం చేయాలి

చొప్పదండి: ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో నిర్వహించే మాదిగల గుండె చప్పుడును విజయవంతం చేయాలని ఎంఆర్‌పీఎస్ కళామండలి రథయాత్ర రాష్ట్ర కోఆర్డినేటర్ రామంచ భరత్‌మాదిగ కోరారు. రుక్మాపూర్ నుంచి కాట్నపల్లి, గుమ్లాపూర్ మీదుగా కరీంనగర్ జిల్లా కళాకారుల రథయాత్రను శనివారం నిర్వహించారు. ఈనెల 20న మంద కృష్ణ మాదిగ ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు వస్తున్నారని, అనంతరం జరిగే వేల గొంతులు, లక్ష డప్పుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి బెజ్జంకి అనిల్‌మాదిగ, తడగొండ శంకర్, మరాంపెల్లి శ్రీధర్, సీపెల్లి నరేశ్, చిలుక దేవేందర్, కొత్తూరి మహేశ్, దినకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వంపై ఆరోపణలు మానుకోవాలి

జమ్మికుంట: తప్పుడు మాటలు, ఆరోపణలతో హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిపై కేసులు నమోదయ్యాయని, ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు మానుకోవాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మొలుగూరి సదయ్య అన్నారు. శనివారం పట్టణంలో విలేకర్లతో మాట్లాడారు.

బీసీ ఆజాది మహిళా సమైక్య మండల అధ్యక్షురాలిగా సరిత

హుజూరాబాద్: శాలపల్లి గ్రామానికి చెందిన సరితను బీసీ ఆజాది మహిళా సమైక్య మండల అధ్యక్షురాలిగా నియమిస్తూ బీసీ ఆజాది ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు జక్కని సంజయ్‌కుమార్, జిల్లా కన్వీనర్ చిలుకమారి శ్రీనివాస్ శనివారం ఉత్తర్వులు అందజేశారు.

చెక్కు అందజేత

గన్నేరువరం: మైలారం గ్రామానికి చెందిన వేదిరే చంటికి రూ.18,500 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు మంజూరు కాగా.. ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు ఆ చెక్కును శనివారం కాంగ్రెస్ నాయకులు అందజేశారు. దుడ్డు మల్లేశం, మైసంపల్లి తిరుపతి, బండి రాములు, వోడ్నాల నర్సయ్య, పురంశెట్టి బాలయ్య, వరాల మల్లేశం, సముద్రాల జానీ, బద్దం శ్రీనివాస్‌రెడ్డి, దుడ్డు నాగరాజు, అక్కన్నపల్లి లచ్చయ్య, గాలిపెల్లి రాజయ్య, అంజి, రమేశ్, రాయలింగు, రాజ్‌కుమార్, శంకర్, పర్శరాములు, పర్శయ్య తదితరులు పాల్గొన్నారు.

సన్మానం

చిగురుమామిడి: మండల కేంద్రానికి చెందిన పోలు సతీశ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో డాక్టరేట్ పొట్టా పొందారు. మణిపూర్ రాష్ట్రంలోని బర్‌టకెందర్ జిల్ యూనివర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసింది. శనివారం సతీశ్‌ను హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, హుస్నాబాద్ జేఏసీ కోకన్వీనర్ మేకల వీరన్నయాదవ్, ఓయూ జేఏసీ వైస్ చైర్మన్ గంపల శ్రీనివాస్, మహిళా విభాగం మండల అధ్యక్షురాలు పోలు స్వప్న సన్మానించారు.

క్రైం కార్నర్..

పెళ్లి కాలేదని బలవన్మరణం

శంకరపట్నం: పెళ్లి కాలేదని శ్రీకాంత్‌రావు అనే వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు కేశవపట్నం ఎస్సై రవి తెలిపారు. ఆయన వివరాల ప్రకారం.. సైదాపూర్ మండలం వెన్నంపల్లి గ్రామానికి చెందిన పేరాల శ్రీకాంత్‌రావు(42) వివాహం కాలేదని ఈనెల 9న రాత్రి శంకరపట్నం మండలం కొత్తగట్టు మత్స్యగిరీంద్రస్వామి గుట్టపై పురుగుల మందు తాగాడు. గమనించిన ఆలయ సిబ్బంది, స్థానికులు కుటుంబ సభ్యులకు సమాచారమందించారు. అదేరోజు రాత్రి వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శుక్రవారం అర్ధరాత్రి చనిపోయినట్లు శ్రీకాంత్‌రావు తండ్రి ప్రభాకర్‌రావు శనివారం కేశవపట్నం పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

మోటార్ల చోరీపై కేసు

చొప్పదండి: పట్టణ శివారులోని అయిదుగురు రైతులకు చెందిన కరెంట్ మోటార్లు చోరీ ఘటనలో రైతు బండారి శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ గొల్లపల్లి అనూష తెలిపారు. సుమారు రూ.65వేల విలువైన మోటార్లు అయిదుగురు రైతులకు చెందినవి దొంగతనానికి గురయ్యాయని, దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

ట్రాక్టర్ డ్రైవర్‌పై..

మండల కేంద్రంలోని భూపాలపట్నం రోడ్డులో అతివేగంగా, అజాగ్రత్తగా ఇసుక లోడుతో వెళ్తున్న ట్రాక్టర్ పట్టణానికి చెందిన చిలుకనూరి లక్ష్మిరాజం ఇంటి గోడను ఢీకొట్టి రూ.1.50లక్షల నష్టం కలిగించిన ఘటనపై ట్రాక్టర్ డ్రైవర్ ఆవుల రమేశ్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

మొలంగూర్‌లో చోరీ

శంకరపట్నం: మొలంగూర్ గ్రామంలో పట్టపగలే ఓ ఇంట్లో చోరీ జరిగింది. మొలంగూర్ గ్రామానికి చెందిన చంద్రారెడ్డి అనే వ్యక్తి వాటర్ ప్లాంట్, గ్రామంలోని సహకార సంఘం గోదాంలో పని చేస్తున్నాడు. ఈ రెండు సంస్థల్లో వచ్చిన డబ్బును ఇంట్లో స్టీల్ క్యాన్‌లో దాచి పెట్టాడు. ఇంట్లో ఎవరు లేని సమయంలో శనివారం మధ్యాహ్నం స్టీల్ క్యాన్‌లో దాచి పెట్టిన రూ.56వేల నగదును దుండగులు ఎత్తుకెళ్లారు. కేశవపట్నం పోలీసులకు సమాచారం అందించాడు. బ్లూకోల్ట్ పోలీసులు చేరుకొని గ్రామంలో సీసీ పుటేజీని పరిశీలించారు. ఎస్సై రవిని వివరాలు కోరగా.. ఫిర్యాదు రాలేదన్నారు.

బైక్‌ల ఢీ.. ఇద్దరికి తీవ్ర గాయాలు

శంకరపట్నం: కేశవపట్నం గ్రామంలో శనివారం రాత్రి రెండు మోటార్ సైకిళ్లు ఢీకొన్న సంఘటనలో ఇద్దరికి తీవ్ర గాయాలైనట్లు స్థానికులు తెలిపారు. మొలంగూర్ గ్రామానికి చెందిన శివనాగేంద్ర, ఏరడపల్లి గ్రామానికి చెందిన ప్రేమ్ వేర్వేరుగా మోటార్ సైకిల్‌పై వెళ్తూ ఢీకొట్టుకున్నారు. ఈ ప్రమాదంలో వీరికి తీవ్ర గాయాలు కాగా.. 108 వాహనంలో కరీంనగర్ ఆస్పత్రికి ప్రేమ్‌ను తరలించారు. శివనాగేంద్రను మరో వాహనంలో ఆస్పత్రికి తరలించారు. సంఘటనా స్థలానికి కేశవపట్నం పోలీసులు చేరుకొని రెండు వాహనాలను పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

చికిత్స పొందుతూ వృద్ధురాలి మృతి

వీణవంక: ఘన్ముక్కుల గ్రామానికి చెందిన ముగల వెంకటేశ్వరి(60) అనే వృద్ధురాలు పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా.. చికిత్స పొదుతూ మృతిచెందింది. పోలీసుల వివరాల ప్రకారం.. మృతురాలి భర్త అనంతరాజ్యం కొద్ది రోజులుగా అనారోగ్యానికి గురయ్యాడు. అప్పులు కాగా.. తనకున్న రెండున్నర ఎకరాల భూమిని అమ్ముకునేందుకు నిర్ణయించుకున్నాడు. మృతురాలికి, తన కుమారుడు నరసింహచారికి మధ్య విభేదాలు వచ్చాయి. భూమి అమ్ముతారనే విషయంలో మనస్తాపానికి గురై ఈనెల 10న తన ఇంట్లో పురుగుల మందు తాగింది. కుటుంబీకులు జమ్మికుంటలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ శనివారం మృతిచెందింది. మృతురాలి భర్త ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తోట తిరుపతి తెలిపారు.

స్మారక స్తూపం కూల్చివేత



చిగురుమామిడి: బొమ్మనపల్లి గ్రామంలో నిర్మించిన స్వాతంత్ర్య సమర యోధుడు ఎలవేని కొరంయ్య స్మారక స్తూపాన్ని కొందరు కూల్చివేశారు. ఈ స్తూపాన్ని 2013లో నిర్మించారు. ఈ భూమిని తాము కొనుగోలు చేశామంటూ కొందరు వ్యక్తులు గతంలో కూడా కూల్చివేశారు. ఈ విషయంపై బాధితులు ఫిర్యాదు కూడా చేశారు. కోర్టు చుట్టూ ఇరువర్గాలు ఈ స్థలం మాదంటే మాదంటూ తిరిగారు. నాలుగు రోజుల క్రితం కూడా సదరు వ్యక్తులు స్తూపాన్ని కూల్చివేశారు. దీంతో అల్లుడు, కూతురు దుర్గాని చంద్రయ్య, భార్య మల్లవ్వ చిగురుమామిడి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. స్తూపాన్ని కూల్చిన మామిడి వెంకటయ్య, కీసర వెంకటయ్యపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై బి.రాజేశ్ తెలిపారు.

పరామర్శ

జమ్మికుంట: మడిపల్లి గ్రామానికి చెందిన గీత కార్మికుడు నాగపూరి విజయ్ ప్రమాదవశాత్తు తాటి చెట్టుపై నుంచి పడి తీవ్ర గాయాలపాలు కాగా.. జమ్మికుంట గీత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు పూదరి విజయ్ శనివారం పరామర్శించారు. నాయకులున్నారు.